హోలీ శుభాకాంక్షలు

వైరారూరల్, మార్చి 24: వైరా నియోజకవర్గ ప్రజలందరికీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హోలీ పర్వదినం ప్రతిఒక్కరి జీవితంలో ఆనందం ఇవ్వాలని, రంగులమయమవుతూ ప్రతిక్షణం సంతోషభరితం కావాలని కోరారు.

స్వామివారి గిరిప్రదక్షిణ

స్వామివారిని గిరిప్రదక్షిణ చేస్తున్న భక్తులు

ఎర్రుపాలెం, మార్చి 24: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ఆదివారం భక్తులు స్వామివారిని గరుడ వాహనంపై గిరిప్రదక్షిణ చేసి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సెల్‌టవర్ నిర్మాణాన్ని ఆపాలి

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న 8వ వార్డు ప్రజలు

వైరాటౌన్, మార్చి 24: వైరా మున్సిపాలిటీలో పరిధిలోని 8వ వార్డులో సెల్‌టవర్ నిర్మాణాన్ని ఆపాలని ఆ వార్డు ప్రజలు ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్సైకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ ఇళ్ల మధ్య సెల్‌టవర్ నిర్మిస్తే రేడియేషన్ ప్రభావంతో అనేక ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జనావాసాల మధ్య నిర్మాణం ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో 8వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ సమైక్య సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దేవరకొండ

వైరాటౌన్/వైరా రూరల్, మార్చి 24: నాయీబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వైరాకు చెందిన దేవరకొండ శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఖమ్మానికి చెందిన గజ్జల వెంకన్న అధ్యక్షుడిగా, వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాల వెంకటస్వామి, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

మధిరరూరల్, మార్చి 24: మండలంలోని సిరిపురం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1990-91 పదోతరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. పూర్వవిద్యార్థులంతా తమ జ్ఞాపకాలను నెమరవేసుకొని ఆనందంగా గడిపారు. ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రముఖ న్యాయవాది నంబూరి జనార్ధన్‌ను సన్మానించారు.

సరస్వతి విద్యాలయంలో..

నాటి గురువులతో పూర్వవిద్యార్థులు

కారేపల్లి, మార్చి 24: మండలంలోని కామేపల్లి క్రాస్‌రోడ్‌లోని సరస్వతీ విద్యాలయంలో ఆదివారం 2004-05 విద్యాసంవత్సరానికి చెందిన పదోతరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళం జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ నామా రామారావు మాట్లాడుతూ విద్యార్థుల చదువుల్లో గురువులతో పాటు తల్లిదండ్రులది కీలకపాత్రన్నారు. రెండున్నర దశాబ్దాల అనంతరం ఒకే వేదికపై చేరుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం పూర్వవిద్యార్థులు గురువులను సన్మానించారు. కార్యక్రమంలో శేషు, నారాయణ, రామ్మూర్తి, జానిమియా, భాస్కర్, ఉపేందర్, రమేశ్, నిర్వహణ కమిటీ సభ్యులు ఎస్‌కే అహ్మద్‌పాషా, మల్లికంటి కృష్ణమూర్తి, నల్లమోతు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యామన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **చెరుకూరి సాహితి D/o : వీరభద్ర రావు, వయస్సు : 26** సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** Flat No. 601, B-Block, CRG Paradise కవిరాజ్‌నగర్, ఖానాపురం హవేళి, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇమ్మటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, అశ్వారావుపేట రిజిష్ట్రారు, ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఏ వార్డునకు మరియు ఏ బ్లాకునకు చెందనటువంటి ధంసలాపురం రెవిన్యూ సర్వే నెంబర్లు : 227/ఆ/1, 227/ఇ, 227/ఉ, 227/ఆ/1, 227/ఆ/1, 228/ఆ/3, 223/ఆ1/1, 227/ఈ, 226/ఇ, 284/ఊ/1, 227/ఆ, 227/ఆ, 228/ఆ & 223/ఆ/1 మించుమేర్లు, **డాక్యుమెంట్ నెం. 5363/2021.** (TLP No. 01/2019/W/ SUDA-KMM), ''హరిత డెవలపర్స్'', ప్లాటు నెం. 102, విస్తీర్ణము : 295-50 చ॥గ॥= 247-07 చ॥మీ॥ గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు :** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర :** ప్లాటు నెం. 95, **ఉత్తరం :** ఇతరుల భూమి, **దక్షిణం :** ప్లాటు నెం. 101.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యామన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బదావత్ లోకేశ్వరం@ లోకేశ్వరం దేవి D/o : బాలు, భర్త :** బోగా శ్రీనివాసు, **వయస్సు : 61**సం॥లు, **వృత్తి :** ఉద్యోగం, **నివాసం :** సాయిబాబా టింపుల్ రోడ్డు, గార్ల గ్రామం మరియు మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇమ్మటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, ఖమ్మం రూరల్ మండల, తల్లంపాడు గ్రామపంచాయితీ, తల్లంపాడు గ్రామ రెవిన్యూ సర్వే నెం. 683/1 మరియు 683/2 మిం.లే. ప్లాటు నెం. 16 మరియు 46 వెరశి రెండు ప్లాట్లు ఏకఖండముగా గల మొత్తం విస్తీర్ణం : 333-33 చ॥గ॥ =278-70 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 4182/2023.**నందు నిర్మాణము గావింపబడిన RCC Roof Ground Floor నిర్మాణ వైశాల్యం : 2773-00 చ॥అ॥ మరియు RCC Roof First Floor నిర్మాణ వైశాల్యం : 2773-00 చ॥అ॥ (టాయిలెట్స్ యుక్తముగా) ఇల్లు ఇంటి నెంబరు : 4-7/4 (Assessment No.1131), మరియు అందు గల సమస్త విద్యుత్ ఫిక్చర్స్, ఖాళీ స్థల యుక్తముగా గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు :** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర :** ప్లాటు నెం. 91 మరియు 195, **ఉత్తరం :** ప్లాటు నెంబరు : 304, **దక్షిణం :** ప్లాటు నెం. 47

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సత్తుపల్లి, కారేపల్లిలో హోలీ వేడుకలు

సత్తుపల్లి: హోలీ వేడుకల్లో యువకులు, చిన్నారులు

పెనుబల్లి: రంగులు చల్లుతున్న సండ్ర

సత్తుపల్లి రూరల్, మార్చి 24: పట్టణంలోని జలగంనగర్‌లో యువకులు, చిన్నారులు ఆదివారం హోలీ వేడుకలు నిర్వహించారు. యువకులు, చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని హోలీ పండుగను జరిపారు. కార్యక్రమంలో జలగంనగర్ వాసులు, యువత, చిన్నారులు పాల్గొన్నారు.

కారేపల్లి మండలంలో..

కారేపల్లి మార్చి 24: మండల వ్యాప్తంగా ఆదివారం గ్రామాల్లో హోలీ సంబురాలు జరిపారు. చిన్నారులు, యువత, మహిళలు కేరింతలు కొడుతూ రంగులు పూసుకున్నారు. బీక్యాతండా, భాగ్యనగర్ తండా, పోలంపల్లి, ఉసిరికాయలపల్లి, బజ్యాతండా, గిద్దెవారిగూడెం గ్రామాల్లో హోలీ సంబురాలు నిర్వహించారు.

హోలీ వేడుకల్లో సండ్ర

పెనుబల్లి, మార్చి 24: లంబాడీల అత్యంత ప్రాచార్యం కలిగిన హోలీ వేడుకలను ప్రతిఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఆదివారం మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు తినిపించి రంగులు చల్లారు. అనంతరం ప్రతిఒక్కరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

కారేపల్లి: వెంకిట్యాతండాలో సంబరాలు జరుపుకొంటున్న మహిళలు

సీతారాముల ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

వేంసూరు, మార్చి 24: మండలంలోని చౌడవరం గ్రామంలో శ్రీసీతారాముల ఆలయం మొదటి వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సత్తుపల్లి రూరల్, మార్చి 24: మండలంలోని కిష్టాపురం గ్రామంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం తిరునాళ్ల మహోత్సవంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చకులు ఎమ్మెల్యేను స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, ఆలయకమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు ప్రపంచానికే ఆదర్శం

కల్లూరు: కొబ్బరి మట్టలతో ర్యాలీ..

పెనుబల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి రూరల్: ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవులు

చింతకాని: నాగులవంచలో క్రైస్తవులు

పెనుబల్లి, మార్చి 24: ఏక్రీస్తు బోధనలు ప్రపంచానికే ఆదర్శనీయమని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పేర్కొన్నారు. ఆదివారం పెనుబల్లిలో నిర్వహించిన మట్టల పండుగలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తోటి వారి పట్ల ప్రేమ, జాలి, దయ, కరుణ చూపించాలని, ఈర్ష్య, ద్వేషాలకు వ్యతిరేకంగా ఉండాలని ఏసుక్రీస్తు సూచించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్రైస్తవ మతపెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు.

కల్లూరు, మార్చి 24: పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ చర్చితో పాటు మండలంలోని పలు చర్చిల్లో ఆదివారం మ్రాణి కొమ్మల ఆదివారం (మట్టల ఆదివారం) పండుగను క్రైస్తవులు జరిపారు. లిటిల్‌ఫ్లవర్ చర్చి ఫాదర్ సురేశ్ జోష్, ఫాదర్ ఆనంద్ ఆధ్వర్యంలో పట్టణంలోని పురవీధుల్లో మ్రాణికొమ్మలు, కొబ్బరి మట్టలు, ఈత చెట్టు కొమ్మలకు పూలతో అలంకరించి క్రైస్తవులు ర్యాలీ నిర్వహించారు. కల్లూరు విచారణ సంఘ క్రైస్తవులు పాల్గొన్నారు.

సత్తుపల్లి రూరల్, మార్చి 24: ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం క్రైస్తవులు మట్టల ఆదివారం నిర్వహించారు. క్రైస్తవులు ప్రార్థనా మందిరాల్లో ప్రార్థనలు చేశారు. అనంతరం సహవాస సంఘాల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో క్రైస్తవులు పాల్గొన్నారు.

చింతకాని, మార్చి 24: మట్టల ఆదివారం పురస్కరించుకోని మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. ప్రొద్దుటూరు చర్చిలో ఫాదర్ ఎం ఏసురత్నం ఆధ్వర్యంలో క్రైస్తవులు ఉపవాస దీక్షలు స్వీకరించారు. ఆయా పాస్టర్లు ప్రవచనాలను, ఉపవాస దీక్షల విశిష్టతలను భక్తులకు వివరించారు. కార్యక్రమంలో ఫాదర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

సందడిగా 'ఫ్రెషర్స్ డే'

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 24: నగరంలోని కాకతీయ యూనివర్సిటీ పీజీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఆదివారం ఘనంగా ఫ్రెషర్స్ డే జరిగింది. వేడుకకు స్పెషల్ బ్రాంచి ఏసీపీ ఎన్.వెంకటేశ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు సందేశమిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చేకూరి రవికుమార్, కోచ్ గౌస్,అధ్యాపకులు మధు, కోటి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు వైన్స్, బార్లు బంద్

మామిళ్లగూడెం, మార్చి 24: హోలీ సందర్భంగా సోమవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జిల్లాలోని అన్ని మద్యం దుకాణాలు, కల్లు కాంపౌండ్లు, బార్లు, రెస్టారెంట్లు మూసి ఉంటాయని జిల్లా ఎక్సైజ్ అధికారి నాగేంద్రరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అంగరంగ వైభవంగా శ్రీనివాస కల్యాణం

కారేపల్లి, మార్చి 24: స్థానిక సంతవేంకటేశ్వర ఆలయంలో ఆదివారం స్వామివారి కల్యాణాన్ని అర్చకులు గోదావరి ఈశ్వరశాస్త్రీ, నాగసాయిశర్మ అంగరంగ వైభవంగా జరిపారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, దేవాదాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

నేడు సత్తెమ్మ అమ్మవారి వార్షికోత్సవం

వేంసూరు, మార్చి 24: మండలంలోని శంభునిగూడెం, చిన్నమల్లేల గ్రామశివారులోని మహాలక్ష్మి స్వరూప సత్తెమ్మ అమ్మవారి వార్షికోత్సవ మహోత్సవం సోమవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 8.30 గంటలకు అమ్మవారికి అభిషేకం, నూతన వస్త్రాలంకరణ, 10 గంటలకు అమ్మవారి బోణాలు సమర్పించుట, 11 గంటలకు మహాఅన్నదానం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

ఇఫార్ విందులో ప్రసాదరెడ్డి, దయాకర్ రెడ్డి

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రసాదరెడ్డి, దయాకర్‌రెడ్డి

కూసుమంచి, మార్చి 24: కూసుమంచిలోని మజీద్ కమిటీ అధ్యక్షుడు, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఎస్‌కే అహ్మద్‌అలీ నివాసంలో ఆదివారం జరిగిన ఇఫ్తార్ విందులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాదరెడ్డి, క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తంబూరి దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ఉపవాస దీక్షలు ఉన్న వారందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, హఫీజుద్దీన్, ఎడవల్లి రాంరెడ్డి, బజ్జూరి రాంరెడ్డి, మాదాసు ఉపేందర్ ముస్లింలు పాల్గొన్నారు.

లోక్యాతండా హోలీలో నాయకులు..

హోలీ సందర్భంగా మండలంలోని లోక్యాతండాలో పొంగులేటి ప్రసాద రెడ్డి, క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తంబూరి దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు. హోలీ వేడుకలో పుట్టిన బిడ్డకు నామకరణం చేశారు. కార్యక్రమంలో సేట్రాం నాయక్, రాజునాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు సిటీ పోలీస్ యాక్ట్ అమలు

మామిళ్లగూడెం, మార్చి 24: హోలీ సందర్భంగా సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని సీపీ సునీల్‌దత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎవరైనా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించినా, బైక్స్‌పై తిరుగుతూ నగరవాసులకు ఇబ్బంది కలిగించినా వారిపై చర్యలు ఉంటాయన్నారు.

కన్నతల్లిని కడతేర్చిన తనయుడు

రఘునాథపాలెం, మార్చి 24: ఆస్తి కోసం ఓ తనయుడు తల్లిని హతమార్చిన దారుణమైన ఘటన ఆదివారం ఖమ్మం నగరంలో వెలుగుచూసింది. ఖానాపురం హవేలీ సీఐ భానుప్రకాశ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నగరానికి చెందిన గౌరిపెద్ది శ్రావణ్‌కుమార్ శర్మ అనే పురోహితుడు హైదరాబాద్‌లో ఉంటున్నాడు. అతడికి కొంతకాలం నుంచి తల్లి రామలక్ష్మి అలియాస్ మీరాబీ (58)తో ఆస్తి విషయంలో గొడవలు జరుగుతున్నాయి. మీరాబీ దివ్యాంగురాలు. శ్రావణ్‌కుమార్ శనివారం ఖమ్మంలోని తల్లి ఉంటున్న ఇంటికి వచ్చాడు. ఆస్తిని చేజిక్కించుకోవాలనే ఆలోచనతో ఆమెపై అర్ధరాత్రి కర్రతో విచక్షణారహితంగా దాడి చేసి హతమార్చాడు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు శ్రావణ్‌కుమార్‌ను అరెస్ట్ చేశారు.

పెద్దాసుపత్రి సందర్శన

ఖమ్మం సిటీ, మార్చి 24: ఖమ్మంలోని సార్వజనీన ఆసుపత్రిలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని రాష్ట్ర చైల్డ్ ఇమ్యూనైజేషన్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుధీర సందర్శించారు. పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పర్యటనలో డీఎంహెచ్‌వో మాలతి, డీఐవో డాక్టర్ ప్రమీల, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ బి.వెంకటేశ్వర్లు, పెద్దాసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ ఉన్నారు.

ముత్తగూడెంలో పోషణ అభియాన్

ముత్తగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

పెనుబల్లి, మార్చి 24: మండలంలోని ముత్తగూడెం అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్‌అభియాన్ కార్యక్రమాన్ని ఆదివారం సూపర్‌వైజర్ బీఎస్ మధులత మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తుందన్నారు. అనంతరం బాలింతలకు, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి రూ.లక్ష వితరణ

చింతకాని, మార్చి 24: మండలంలో పందిళ్లపల్లి గ్రామంలో నూతన చర్చి నిర్మాణానికి రూ.లక్ష నగదును అదే గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు అలవాల జనార్ధన్ చర్చి ఫాదర్ శ్యాంసన్‌కు అందజేశారు. కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు డానియేలు, ఇస్సాక్, మోషే, రాణి, స్వరూప, సంఘం సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'ప్రియదర్శిని'లో రంగస్థల శిక్షణా తరగతులు

విద్యార్థినులకు శిక్షణ ఇస్తున్న నిర్వాహకులు

ఖమ్మం రూరల్, మార్చి 24: ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ విద్యార్థినులకు ఆదివారం దర్శకుడు శ్రీనివాస్ దెంచనాల ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం నిర్వహించారు. కళాశాలకు చెందిన 50మంది విద్యార్థినులకు వివిధ రకాల రంగస్థలానికి చెందిన పద్ధతులను దర్శకుడు వివరించారు. సామాజిక స్పృహ, వ్యక్తిత్వ వికాసంకు సంభందించిన స్టోరీలను ప్రదర్శించారు. అనంతరం దర్శకుడిని కళాశాల చైర్మన్ కాట్రెపల్లి నవీన్‌బాబు, డైరక్టర్ అట్లూరి వీరబాబు సత్కరించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు: డీఈవో

మాట్లాడుతున్న డీఈవో సోమశేఖర శర్మ

ఖమ్మం ఎడ్యుకేషన్/ కూసుమంచి, మార్చి 24: పదోతరగతి పరీక్షా కేంద్రాల్లో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని డీఈవో సోమశేఖరశర్మ హెచ్చరించారు. కూసుమంచి పరీక్షా కేంద్రంలో శనివారం టి.రిషి, ఎ.అరవింద్, బానోత్ మంగీలాల్, రెడ్డిమళ్ల గణేష్, ఇంతియాజ్ అహ్మద్, ఎండీ హర్షద్ అహ్మద్, కొక్కిరేణి సీతారాములు అనే వ్యక్తులు విద్యార్థులకు కాపీలు అందించేందుకు యత్నించారన్నారు. వారిపై పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ వెంకటరెడ్డి కూసుమంచి పోలీసులకు ఫిర్యాదుచేశారన్నారు. 144 సెక్షన్ ఉల్లంఘన, మాల్ ప్రాక్టీస్ చట్టాల ప్రకారం పోలీసులు కేసులు నమోదు చేశారన్నారు.

రక్తదాన శిబిరం

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న నిర్వాహకులు

ఖమ్మం రూరల్, మార్చి 24: భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం సామియో స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని తాళ్లేసేతండాలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని సీపీఎం నాయకుడు ఊరడి సుదర్శనరెడ్డి ప్రారంభించారు. 52 మంది సంస్థ సభ్యులు, యువకులు రక్తదానం చేశారు. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా రక్తదానం చాల గొప్పదన్నారు. కార్యక్రమంలో సామియో స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు విజయ్‌రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు, డీవైఎఫ్‌వై జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్, జక్కంపుడి కృష్ణ, అనీష్, నర్సింహారావు, గడ్డం వీరబాబు, జయప్రసాదరావు, ఉమాకర్, నరేశ్, శ్రీకాంత్, పుల్లయ్య, వినయ్ పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయ ప్రతిష్ఠ

మూలస్తంభం ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు

సత్తుపల్లి, మార్చి 24: పట్టణంలోని జలగంనగర్‌లోని శ్రీకృష్ణ మందిరం వద్ద ఆలయ ప్రతిష్ఠలో భాగంగా ఆదివారం ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేసి యాగశాల మూలస్తంభాన్ని నిర్వహించి ఏర్పాటు చేశారు. భక్తులు, ఆలయ కమిటీ బాధ్యులు అభిషేకం నిర్వహించారు.

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు గణేశ్

పెనుబల్లి, మార్చి 24: ఈ నెల 31 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు బీహార్ రాష్ట్రంలో జరుగనున్న 52వ సీనియర్ పురుషుల జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు మండలంలోని టేకులపల్లి గ్రామానికి చెందిన సీహెచ్ గణేశ్ ఎంపిక య్యాడు. ఖమ్మం జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పోట్ల శ్రీకాంత్, డాక్టర్ రఘునందన్, చలమల కృష్ణయ్య, పాముల శ్రీను, సీనియర్ క్రీడాకారులు గణేశ్‌ను అభినందించారు.

కన్నుల పండుగగా తిరుపతమ్మ కల్యాణం

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కూసుమంచి, మార్చి 24: మండలంలోని ధర్మాతండాలోని శ్రీ గోపయ్య స్వామి సమేత లక్ష్మీతిరుపతమ్మ కల్యాణాన్ని ఆదివారం అర్చకులు స్వామినాథన్, రంగబాలాజీ కన్నుల పండుగగా నిర్వహించారు. కల్యాణంలో ఆరుగురు దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ బాధ్యులు వీర్యా, లచ్చిరాం, వీరయ్య, కృష్ణ, భిక్షం, మాజీ సర్పంచ్ పింప్లీ తదితరులు పాల్గొన్నారు.

నంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలు తప్పితే చర్యలు

వాహ